క్లుప్తంగా

అందరి భాగస్వామ్యంతో సేవలు



ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న రోటరీ మాజీ గవర్నర్ పూషా

బోట్‌క్లబ్: వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేయవచ్చునని రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ పూషా అన్నారు. స్థానిక రోటరీ హాల్‌లో బుధవారం రోటరీక్లబ్ కాకినాడ ఎలైట్ క్లబ్, రోటరీ క్లబ్ కాకినాడ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు సమాజంలో నిరుపేదలను గుర్తించి వారిని ఆదుకోవడంలో రోటరీ క్లబ్ ముందుంటుందన్నారు. లలితా రైస్ ఇండస్ట్రీస్ అధినేత ఆదిష్‌బాబు మాట్లాడుతూ క్లబ్ సభ్యులుగా ఉంటే అనేక సేవా కార్యక్రమాలు చేయవచ్చునన్నారు. ఎలైట్ క్లబ్ నూతన సభ్యునిగా రంజితనాయుడును ఆహ్వానించారు. కాకినాడ నగర పాలకసంస్థ స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పని చేస్తూ, సమాజ సేవలందిస్తున్న సుబ్బారావును క్లబ్ సభ్యులు సత్కరించారు.

వివేకానందుని విగ్రహానికి పెయింటింగ్



బోట్‌క్లబ్: స్థానిక కుళాయి చెరువు పార్కు ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ రూ. 60 వేలతో పెయింటింగ్ వేయించారు. పదేళ్ల క్రితం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దగ్గర నుంచి పెయింట్ వేయకపోవడంతో కళా విహీనంగా తయారవడంతో అధికారుల అనుమతితో ఈ చర్యలు తీసుకున్నారు.

భావనారాయణుని ఆలయ ప్రహరీ నిర్మాణం ప్రారంభం



ప్రహరీ శిథిలాలను తొలగిస్తున్న సిబ్బంది

కాకినాడ రూరల్: సర్పవరం గ్రామంలో రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామి ఆలయంలో అతి పురాతనమైన ప్రహరీ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. కొన్నేళ్ల క్రితం కూలిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. పురావస్తు శాఖ అధికారులు గోడ నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో ఈఓ మాచిరాజు లక్ష్మీ నారాయణ పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. కూలిన గోడ శిథిలాలను జేసీబీ సహాయంతో తొలించారు. గానుగ సున్నంతో నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా ఈఓ తెలియజేశారు.

లక్ష్మీహయగ్రీవునిగా సీతారామయ్య



బోట్‌క్లబ్: రజిత చిన్న దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి లక్ష్మీహయగ్రీవ అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

16 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

కాకినాడ రూరల్: సర్పవరం పోలీసు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 16 మందిపై కేసులు నమోదు చేసినట్టు సీఐ పెద్దిరాజు బుధవారం తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీ చేసి డ్రంక్ కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ ముందు వారిని హాజరపరిచామన్నారు. 9 మందికి రెండు రోజుల చొప్పున జైలు, మిగిలిన ఏడుగురిలో ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించారన్నారు.

బాల్యానికి బంధనాలేల?

- బాల్య వివాహాల నియంత్రణకు ప్రభుత్వాల కట్టుదిట్టమైన చర్యలు
- తొలిసారి వివిధ శాఖల సమన్వయంతో నిర్వహణ



విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్న డీసీపీవో వెంకట్

కాకినాడ క్రైం: బాల్యం ఎంతో అమూల్యమైనది. ఆడిపాడే పసితనం అసంబద్ధ వైవాహిక బంధాల మాటున మగ్గిపోతోంది. తన ఈడు పిల్లలు ఆటపాటలతో, చదువు సంధ్యలతో నాణ్యమైన జీవితాన్ని అనుభవిస్తుంటే, బాల్య వివాహ ఊబిలో చిక్కుకున్న ఎందరో పసిమొగ్గలు నిండు గర్భంతో విషాద వదనాలతో తమ నిండు జీవితాన్ని తమవారి స్వార్థానికి, స్వప్రయోజనాలకు అర్పించేసి బలిపశువులు అవుతున్నారు. అటువంటి వారిని గుర్తించి, ఈ దారుణాలను అరికట్టేందుకు మాతాశిశు సంక్షేమ శాఖ నడుంబిగించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో బాల్య వివాహాల నుంచి బాలల్ని విముక్తుల్ని చేసే గురుతర బాధ్యతకు శ్రీకారం చుట్టింది.

కొత్త కార్యక్రమం...

నేటి వరకు ఐసీడీఎస్ పరిధిలోనే నిర్వహించిన బాల్య వివాహ నిర్మూలన కార్యక్రమాలు ప్రస్తుతం విస్తృతం అయ్యాయి. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బాల్ వివాహ ముక్త భారత్ కార్యక్రమం మండలాల వారీగా జరిగింది. గతంలా ఒక్క ఐసీడీఎస్ మాత్రమే కాకుండా ఎడ్యుకేషన్, ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, సెర్ప్, మెప్మా విభాగాలు భాగస్వామ్యం కావడం విశేషం.

ఏం చేస్తారు?

తాజా కార్యక్రమ పరిధిలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించడంతో పాటు కిషోరి వికాసం కార్యక్రమ పరిధిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. నృత్య రూపకాల రూపంలో అవగాహన పెంపొందిస్తారు. విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా మరిన్ని ప్రయోజనాలు సిద్ధించే అవకాశం ఉన్న నేపథ్యంలో వారిని ప్రోత్సహిస్తారు. బాల్య వివాహాల నియంత్రణే లక్ష్యంగా విషయావగాహన కోసం బోధనలు చేపడతారు. క్విజ్‌తో పాటు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు ఇస్తారు. బాల్య వివాహ చట్టాలు, పోక్సో చట్టాలపై న్యాయకోవిదులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ర్యాలీలు, సమావేశాల ద్వారా మరింత ఫలవంతమైన ప్రయోజనాలను పొందేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

మండలాల వారీగా పర్యవేక్షణ...

తాజా కార్యక్రమం వివిధ విభాగాల సమ్మిళితం కావడంతో మండలాల వారీగా సదరు శాఖలన్నింటి సముదాయంగా బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహిస్తారు. కాకినాడ అర్బన్, గ్రామీణ మండలాల్లో నిర్వహించనున్న కార్యక్రమాలకు ఎంఆర్‌వో, ఎండీవో, ఎంఈవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎస్‌హెచ్‌వోలు పర్యవేక్షణాధికారులుగా వ్యవహరించనున్నారు.

బాల్య వివాహాలకు ఇవీ కారణాలు

బాల్య వివాహాలకు ప్రధాన కారణాలు అవగాహన లోపమే అని కాకినాడ జీపీ-1 సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బత్తిన ప్రభావతి తెలిపారు. పేద, నిరుపేద వర్గాల్లోనే ఈ జాడ్యం ఉంటుందని భావిస్తున్నా నిజానికి మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లోనే బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవుతున్నాయని అన్నారు. కుమార్తె భారమని భావించే కుటుంబాలు, పరువు, బరువు పోకడలు బాలల నిండు జీవితాలను చిదిమేస్తున్నాయని ప్రభావతి తెలిపారు. తల్లిదండ్రుల్లో అవగాహన లోపం, ఆర్థిక కారణాలు, ప్రలోభాలు బాలికల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వివాహం జరిగిపోయినా చర్యలు

బాల్య వివాహం చేసుకున్న వ్యక్తితో పాటు మిగిలిన వారికి వివాహం తర్వాత అయినా చర్యలు తప్పవని ఐసీడీఎస్ ఓడీఎస్ శైలజ తెలిపారు. వివాహం అయిన రెండేళ్ల లోపు వరకు చర్యలకు అర్హులేనని అన్నారు. మైనర్‌గా ఉన్న బాలిక గర్భం ధరిస్తే పోక్సో చట్టం పరిధిలో భర్త స్థానంలో కారకుడిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇటువంటి కేసులు ఎవరి దృష్టికి వచ్చినా కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న దిశ వన్‌స్టాప్ సెంటర్‌ను లేదా దిశ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని శైలజ అన్నారు.



క్షేత్రస్థాయిలో అవలంబించాల్సిన విధానాలను వివిధ విభాగాల సిబ్బందికి వివరిస్తున్న శైలజ



బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

జరిమానా.. జైలు..

18 ఏళ్ల లోపు బాలికకు వివాహం చేస్తే, అలాగే 21 ఏళ్ల లోపు బాలుడికి వివాహం చేసినా అటువంటి వివాహాలను బాల్య వివాహాలుగా పరిగణిస్తారని డీసీపీవో వెంకట్ తెలిపారు. బాల్య వివాహాలలో మేజర్ అయిన పెళ్లి కుమారుడు, ఇరువైపుల పెద్దలు, పురోహితులు లేదా మత పెద్దలు ఇలా ప్రతి ఒక్కరి పైనా కేసు నమోదు చేసి వారికి జరిమానా విధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరికి రూ.లక్ష జరిమానాతో పాటు కనీసం రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని వెంకట్ తెలిపారు. బాల్య వివాహానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపైన, పాల్గొన్న వారిపైనా బాల్య వివాహ నిర్మూలన చట్టంతో పాటు పోక్సో చట్ట పరిధిలో కేసు నమోదు చేస్తారని అన్నారు.

శాఖల సమన్వయంతో సత్ఫలితాలు



ఐసీడీఎస్ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనపై నిరాటంకంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సత్ఫలితాలు వస్తున్నాయి. తాజా కార్యక్రమం ద్వారా శాఖల సమన్వయంతో మరింత ప్రయోజనం చేకూర్చనుంది. గత ఏడాదిలో 56 బాల్య వివాహాలను ఐసీడీఎస్ తరఫున అడ్డుకున్నాం. తల్లిదండ్రులు, బాలలకు కౌన్సెలింగ్ ఇచ్చి, బాధ్యులపై చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేశాం.
– కొండా ప్రవీణ, పీడీ, ఐసీడీఎస్

బాల్య వివాహ నష్టాలపై అవగాహన

బాల్య వివాహ నష్టాలపై అవగాహన కల్పించే ప్రక్రియలో భాగంగా బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి ఏటిమొగ కమ్యూనిటీ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశ వన్‌స్టాప్ సెంటర్ ఓడీఎస్ ఆర్.శైలజ, మెప్మా సీవో శైలజ, న్యాయవాదులు జి.సునీల్ కాంత్, పి.ఏసుబాబు, లక్ష్మీనారాయణ, గోపాల కృష్ణ సహా అంగన్‌వాడీ టీచర్లు దయావతి, సరోజినీ దేవి, నూకరత్నం, శ్రీ వల్లి ఐసీడీఎస్, మెప్మా సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆర్‌పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

రైతులూ.. ఫెంగల్‌తో అప్రమత్తం

- తుపాను హెచ్చరికలతో జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్, ఎంఏఓ హితవు
- మండలంలోని పలు ప్రాంతాల్లో పంటలను పరిశీలించి సూచనలు



కొరిపల్లిలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, ఎంఏఓ రాజేష్

కరప: ఫెంగల్ తుపాన్ ప్రభావంతో గురు, శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, ఎంఏఓ ఏవీ రాజేష్ సూచించారు. మండల పరిధిలో కరప, కొరిపల్లి, జెడ్. భావారం తదితర గ్రామాల్లో బుధవారం అధికారులు పర్యటించి వరి పంట కోతలను, కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. కోతకోసి పనలమీద ఉన్న ప్రాంతాల్లో వరిపంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. మళ్లలో ఉన్న ధాన్యం రాశులను మెరక ప్రాంతాల్లోకి తీసుకొచ్చి, రాశులు చేసుకుని, తడిసిపోకుండా బరకాలతో కప్పుకోవాలన్నారు. కోత కోయని రైతులు నాలుగు రోజుల పాటు వరికోతలు వాయిదా వేసుకోవాలన్నారు. రైతులు ధాన్యాన్ని రైసు మిల్లులకు పంపించు కోవాలనుకుంటే తమకు నచ్చిన మిల్లులకు, అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యాన్ని తరలించుకోవచ్చన్నారు. తేమ 17 శాతం కంటే ఎక్కువ ఉంటే క్వింటాకు ఒక కిలో, 19 శాతం ఉంటే రెండు కిలోలు, 20 శాతం ఉంటే మూడు కిలోలు వంతున ప్రతి పాయింట్‌కు ఒక కిలో చొప్పున వెసులుబాటు కల్పించిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంటీయూ 1318 రకం సాగు చేసిన రైతులు ఎవరూ తుపాన్ వెళ్లే వరకు కోతలు కోయవద్దన్నారు. ఈ రకం అధిక వర్షాలకు, ముంపునకు తట్టుకుంటుందని, ఎటువంటి నష్టం వాటిల్లదని ఎంఏఓ సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి బి.శ్రీరాములు, వీఏఏ తేజ తదితరులు పాల్గొన్నారు.



కోతకు వచ్చిన వరిచేనును పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంఏఓ

రక్తదాతలకు వసతులు కరవు

జీజీహెచ్‌లో పరిస్థితులపై కలెక్టర్‌కు దాతల వినతి

కరప: కాకినాడ జీజీహెచ్‌లో బ్లడ్‌బ్యాంక్ వద్ద కనీస సౌకర్యాలు లేక రక్తదాతలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ షణ్మోహన్‌కు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, డాక్టర్ పెంటగట్ల మణికుమార్ తదితర రక్తదాతలు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. గత 30 ఏళ్లుగా రోగుల బంధువులు కోరిన మరుక్షణం తాము ఏర్పాటు చేసిన గ్రూపులోని రక్తదాతలను సమాయత్తం చేస్తున్నామని, మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో తాను ఇంత వరకు 90 సార్లు రక్తాన్ని, 5 సార్లు సింగల్ డోనార్ ప్లేట్‌లెట్లు ఇచ్చానని తాతీలు తెలిపారు. అలాగే డాక్టర్ పెంటగట్ల మణికుమార్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవా సంస్థ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి రక్తాన్ని సమకూరుస్తున్నామని వివరించారు. కానీ జీజీహెచ్‌లో కనీస సౌకర్యాలు లేక రక్తదాతలు ఇబ్బందులు పడుతున్నారని, కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా, రోగి బెడ్‌పైనే రక్తదాతను పడుకోబెట్టి రక్తం సేకరిస్తున్నారని వివరించారు. రక్తదానం అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు ఫ్యాన్లు, ఏసీలు పనిచేయని పరిస్థితి ఉందని, అలాగే తక్షణ శక్తినిచ్చే ఫ్రూటీ, బిస్కెట్ ప్యాకెట్‌కానీ ఇవ్వడం లేదన్నారు. గ్లూకోజ్ ఇచ్చి పంపుతున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో వారు పేర్కొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్శెట్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

మహా కుంభాభిషేకానికి కన్నబాబుకు ఆహ్వానం



మాజీ మంత్రి కన్నబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న తాతయ్య నాయుడు

కాకినాడ రూరల్: సాగర తీరాన కుంభాభిషేకం రేవు వద్ద మంగళాంబిక సమేత ఆదికుంభేశ్వర స్వామి ఆలయం వద్ద ఒకటో తేదీన జరగనున్న మహాకుంభాభిషేకంలో పాల్గొనాలని మాజీ మంత్రి కురసాల కన్నబాబును నిర్వాహకులు ఆహ్వానించారు. రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో కన్నబాబును బోగిరెడ్డి తాతయ్యనాయుడు, వాసు, దొరబాబు తదితరులు బుధవారం కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మహాకుంభాభిషేకంలో పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు కావాలని వారు కోరడంతో తప్పక హాజరవుతానని కన్నబాబు వారికి తెలియజేశారు.

పిల్లలకు మద్యం విక్రయించొద్దు

బోట్‌క్లబ్: ప్రభుత్వం అనుమతించిన ప్రయివేటు మద్యం దుకాణాల్లో చిన్నపిల్లలకు సైతం మద్యం విక్రయిస్తున్నారని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో 36 దుకాణాలు ఉండగా మరో 200కి పైగా బెల్టుషాపులు ఉన్నాయన్నారు. 90 శాతం దుకాణాల్లో లూజు విక్రయాలు సాగుతున్నాయన్నారు. అర్ధరాత్రి దాటే వరకూ దుకాణాలు నడుస్తున్నాయన్నారు. బ్రాందీ షాపులు పబ్లిక్‌బార్ తరహాలో తయారయ్యాయన్నారు. పది, పన్నెండేళ్ల వయసు వారు మద్యానికి అలవాటు పడుతున్నారన్నారు. నడిరోడ్డుపై మద్యం సేవించి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. ఓవర్ బ్రిడ్జిల కింద గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారన్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

స్కూల్ పిల్లల ఆటోలపై కేసులు



అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్న చిన్నారుల ఆటోతో ట్రాఫిక్ ఎస్సై రత్నం తదితరులు

కాకినాడ రూరల్: పిఠాపురంలో రోడ్డులో అచ్చంపేట జంక్షన్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం పరిమితికి మించి స్కూల్ పిల్లలతో పయణిస్తున్న 15 ఆటోలపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఎస్సై రత్నం తెలిపిన వివరాల మేరకు ట్రాఫిక్ సీఐ రామారావు ఆదేశాల మేరకు స్కూల్ పిల్లలతో నడుపుతున్న ఆటోలను తనిఖీ చేశామన్నారు. అధిక సంఖ్యలో ఆటోలలో చిన్నారులు ఉండడంతో కేసులు నమోదు చేసి ఒక్కొక్క ఆటోకు రూ.500 చొప్పున జరిమానా విధించామన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాధ్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20